www.aksharavelugu.com

# అక్షర వెలుగు

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

గురు వారం
30 జూన్ 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
సంపుటి - 01, సంచిక-110
పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :
గోసుకొండ పృధ్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## టైలర్ హత్యకేసును ఎన్ఐఎకు అప్పగింత



- ఉగ్రవాద సంస్థతో హంతకులకు సంబంధాలు
- దేశవ్యాప్త నిరసనలతో కేంద్ర హోంశాఖ నిర్ణయం
- ఎన్ఐఎకు అప్పగిస్తూ హోంమంత్రి అమిత్ షా ఆదేశాలు

**న్యూఢిల్లీ, జూన్ 29(అక్షర వెలుగు):** ఉదయపూర్‌లో నిన్న జరిగిన టైలర్ కన్హయ్య లాల్ దారుణ హత్య ఘటన దర్యాప్తు బాధ్యతను జాతీయ దర్యాప్తు సంస్థ (ఔఎం)కు అప్పగించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కన్హయ్య లాల్ తేలి దారుణ హత్య కేసు కేసులో అంతర్జాతీయ లింక్‌ల ప్రమేయాన్ని క్షుణ్ణంగా పరిశోధించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అధికారులను కోరారు.దారుణమైన హత్యోదంతంపై రాష్ట్రంలో వ్యక్తమైన ఆగ్రహంతో పలు హింసాత్మక సంఘటనలు జరిగాయి.దీంతో రాజస్థాన్ రాష్ట్రంలో ఒక నెల పాటు నిషేధాజ్ఞలు విధించారు. ఉదయపూర్ నగరంలోని ఏడు పోలీస్ స్టేషన్ల పరిధిలో తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కర్ఫ్యూ విధించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఉదయ్‌పూర్ ఘటనపై ఇవాళ రాజస్థాన్ సీఎం సమావేశం కానున్నారు.ఉదయ్‌పూర్ హత్య ఘటనపై చర్చించేందుకు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ బుధవారం మధ్యాహ్నం సమావేశం అయ్యారు. జైపూర్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరగింది.పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి ట్విట్టర్‌లో ఇలా రాశారు. ఉదయపూర్‌కు చెందిన 2

## నేటి నుంచి బోనాల జాతర





- గోల్కొండ బోనాలతో ఉత్సవాలు మొదలు
- గోల్కొండ బోనాల్లో పట్టువస్త్రాలు సమర్పించనున్న మంత్రులు

**హైదరాబాద్, జూన్ 29(అక్షర వెలుగు):** ఆషాడమాసం రావడంతో తెలంగాణలో బోనాల సందడి నెలకొననుంది. ఆషాడ బోనాలకు తెలంగాణ పెట్టింది పేరు. ఆడపడుచులంతా.. బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. డప్పు దరువుల మధ్య పోతరాజుల నృత్యాలు, పూనకంతో ఊగిపోయే భక్తులతో అమ్మవారి ఆలయాలన్నీ సందడి సందడిగా మారబోతున్నాయి. మొదట గోల్కొండలో బోనాలు ప్రారంభమౌతాయి. అనంతరం సికింద్రబాద్ మహంకాళి బోనాలు జరుగుతాయి. ఇతర ప్రాంతాల్లో జరిగే బోనాలతో సందడి ముగియనుంది. ఈ నెల 30వ తేదీ 2

## సామాన్యులపై మరింత జిఎస్టీ భారం

తినుబండారాలపై వడ్డింపులకు ఓకే




**న్యూఢిల్లీ, జూన్ 29(అక్షర వెలుగు):** ఓవైపు జిఎస్టీలు తగగ్గించాలన్న డిమాండ్ వస్తున్నా కేందరం వెనక్కి తగ్గకపోగా మరింత భారం మోపుతోంది. భారాల మోత సామాన్యలుకు గుదిబండగా మారుతున్నా మోడీ ప్రభుత్వంలో మార్పు రావడం లేదు. తాజాగా ప్యాకింగ్ చేసిన లస్సీ, బటర్ మిల్క్, పెరుగు, గోధుమ పిండి, తృణ ధాన్యాలు, తేనె, అప్పడాలు,ఆహార ధాన్యాలు, మాంసం, చేపల), మరమరాలు, బెల్లం మరింత ప్రియం కానున్నాయి. ఎందుకంటే.. వీటితో పాటు పలు డెయిరీ, వ్యవసాయ ఉత్పత్తులను 5 శాతంలోపు వస్తు,సేవల పన్ను (జీఎస్టీ) శ్లాబ్‌లోకి చేర్చేందుకు జీఎస్టీ కౌన్సిల్ బుధవారం పచ్చజెండా ఊపింది. ఈమేరకు రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, ఫిట్‌మెంట్ కమిటీలతో కూడిన బృందం 2

## ఏజెన్సీ రైతులను ఆదుకోవాలి

ఎస్సీలకు ఇక్కడా దళితబంధు అమలు చేయాలి



**ఖమ్మం, జూన్ 29(అక్షర వెలుగు):** ఏజెన్సీ ప్రాంతం మూలంగా తమకు పట్టాలు లేవని, పహానీ పత్రాలు కొద్ది సంవత్సరాల నుండి నిలిపివేయడంతో బ్యాంకు రుణాలు పొందలేక పోతున్నామని ఏజెన్సీ రైతులు అంటున్నారు. దీంతో ప్రభుత్వ సహాయం అందక, అప్పులు లభించక ఉన్న భూములు బీడు భూములుగా మారే దుస్థితి నెలకొందన్నారు. జిల్లాలోని మైదానప్రాంత ఎస్సీలకు పట్టాలు, పహానీలు అందుబాటులో ఉన్నాయి. వారు బ్యాంకు రుణాలు పొందుతూ వ్యవసాయం చేసుకుంటున్నారు. వారికి ప్రభుత్వ పథకాలు రైతు బంధు, రైతు బీమా లాంటివి వర్తిస్తాయి. బడిలో విద్యార్థులకు సీట్లు లభిస్తాయి, హాస్టళ్లలో అక్కడి విద్యార్థులకు అవకాశం ఉంటుంది. కానీ ఏజెన్సీలో ఇవేమి తమకు అందుబాటులో లేవు. ఏజెన్సీలో కేవలం కల్యాణ లక్ష్మి, పింఛన్లు, రేషన్‌బియ్యం వంటి పథకాలు పొందుతున్నామని చెబుతున్నారు. ఈ ప్రాంతంలో తాము పూర్వం నుండి గిరిజనులతో కలిసి సహజీవనం గడుపుతున్నామన్నారు. అప్పట్లో చదువు సంధ్యలు లేక, కేవలం కటుంబ పోషణెళి ధ్యేయంగా కాలం గడుపుతూ పోడు భూములు సాగు చేస్తూ వచ్చారని పేర్కొన్నారు. కాలాంతరం ఈప్రాంతం 1970లో షెడ్యుల్ ప్రాంతంగా మారిందన్నారు. ఇక చేసేది లేక వ్యవసాయం కోసం ప్రభుత్వ సహాయం అందక అప్పులు చేసుకుంటూ వారసుల మాదిరిగా పోడు భూములపై ఆధార పడుతూ కుటుంబ పోషణ గావిస్తున్నామని వివరిస్తున్నారు. దళిత బంధు కింద ప్యాకేజీ కేటాయించాలిఏజెన్సీ ఎస్సీలకు ప్రభుత్వం దళిత బందు పథకం కింద ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని వారు అంటున్నారు. ఈ పథకం కింద ఎస్సీలను పూర్తిస్థాయిలో అభివృద్ధి పర్చేందుకు ప్రతి ఎస్సీ 2

## ఆత్మహత్యలతో జీవితాలను అంతం చేసుకోవద్దు

- పరీక్షలే జీవితం కాదని గుర్తించండి
- ఇంటర్ ఫెయిల్ విద్యార్థులకు రేవంత్ వినతి
- ఫీజులు మినహాయించాలని ప్రభుత్వానికి సూచన



**హైదరాబాద్, జూన్ 29(అక్షర వెలుగు):** ఇంటర్మీడియట్ ఫలితాల విడుదల తర్వాత విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటంపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆందోళనవ్యక్తం చేశారు. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని విద్యార్థులు ప్రాణాలు తీసుకోవడం చూస్తుంటే తన గుండె తరుక్కుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితం విలువ తెలుసుకుని.. ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. పరీక్షల కంటే ప్రాణాలు ముఖ్యమని హితవు పలికారు. ఇంటర్మీడియట్ ఫలితాలపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పందించారు. పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు ప్రాణాలు తీసుకోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేరోజు ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమని వాపోయారు. వారి తల్లిదండ్రుల పరిస్థితి చూస్తుంటే తన గుండె బరువెక్కుతోందని అన్నారు. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయినా.. మళ్లీ సప్లిమెంటరీ రాసుకోవచ్చని.. విద్యార్థులెవరూ అధైర్యపడొద్దని రేవంత్ సూచించారు. పరీక్షలకన్నా.. చదువుకన్నా.. ప్రాణాలు విలువైనవని.. తల్లిదండ్రులు విలువైన వారని చెప్పారు. వారి కోసమైనా తమ భవిష్యత్‌ను అర్ధాంతరంగా ముగించుకోవద్దని అన్నారు.మరోవైపు సప్లిమెంటరీ, రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ రుసుములను మాఫీ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని రేవంత్ కోరారు. ట్విటర్‌లో ఈ మేరకు ట్వీట్ చేస్తూ వారిని ట్యాగ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్ కోసమైనా తెలంగాణ సర్కార్ వీలైనంత త్వరగా చర్యలకు ఉపక్రమించాలని కోరారు. ఎటువంటి కఠినమైన చర్యలు తీసుకోవద్దని ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆటా మహా సభలకు ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, జూన్ 29(అక్షర వెలుగు):** అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆటా 17 వ మహాసభల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొననున్నారు. అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో జూలై 1-3 వరకు జరగనున్న ఆటా మహాసభలు యూత్ కన్వెన్షన్‌లో పాల్గొనాల్సిందింగా ఎమ్మెల్సీ కవితను ఆటా ప్రతినిధులు ఆహ్వానించారు. జూలై 2 న ఆటా మహాసభల్లో పాల్గొననున్న ఎమ్మెల్సీ కవిత అదే రోజు మధ్యాహ్నం తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించనున్నారు. సాయంత్రం 8 గంటలకు దాదాపు 10వేల మంది ప్రతినిధులు హాజరయ్యే ఆటాప్రైమ్ మీట్‌కు ఎమ్మెల్సీ కవిత అతిథిగా హాజరుకానున్నారు. అనంతరం ఇదే సమావేశంలో బతుకమ్మ పండుగపై ఆటా ప్రచురించిన బతుకమ్మ ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తారు. ప్రతిష్టాత్మకంగా ఆటా నిర్వహించే ఈ వేడుకలు ఈ సంవత్సరం మరింత పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆటా ప్రతినిధులు తెలిపారు. వందలాదిగా వలంటీర్లు వివిధ ఏర్పాట్ల కోసం 80 కమిటీలుగా ఏర్పడి ఇందుకోసం శ్రమిస్తున్నట్లు ఆటా ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు.

## బిజెపి, కాంగ్రెస్‌లవి బోగస్ మాటలు





- వారిని నమ్మొద్దన్న మంత్రి ఎర్రబెల్లి
- తెలంగాణ పథకాలు ఎక్కడా లేవని వెల్లడి

**వరంగల్, జూన్ 29(అక్షర వెలుగు):** కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బోగస్ మాటలు మాట్లాడుతున్నాయని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫైర్ అయ్యారు. కాంగ్రెస్,బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలుకు ఆలవిగాని హామీలు ఇస్తున్నారు.అధికారంలో ఉన్నన్ని రోజులు దోపిడీ చేశారు. బీజేపీ బడా జూటా మాటలను ఇంకా నమ్ముదామా? అని ప్రశ్నించారు. బుధవారం జిల్లాలోని సంగెం మండలం ఆశాలపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..కాంగ్రెస్ కల్లబొల్లి మాటలను ఎవరూ నమ్మొద్దన్నారు. ఊరికి ఒకరిద్దరు మోపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని మంత్రి మండిపడ్డారు. దేశంలో ఎక్కడ లేనన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారు. రైతులకు ఎదురు పెట్టుబడి పెట్టిన మహాను భావుడు కేసీఆర్ అని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతుబంధు, రైతుబీమా ఉందా? 24 గంటల కరెంటు ఎక్కడైనా వస్తుందా? మన కేసీఆర్ కిట్లు ఎక్కడైనా ఇస్తున్నారా? కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, అమ్మ ఒడి వంటి పథకాలు దేశంలో ఎక్కడా లేవని మంత్రి స్పష్టం చేశారు. సంగెం మండలానికి ఎక్కువ నిధులు ఇచ్చాం. ఇంకా 2

## 2న హైదరాబాద్‌కు యశ్వంత్ సిన్హా

ప్రధాని పర్యటనకు రోజు ముందే ప్రచారం



**హైదరాబాద్, జూన్ 29(అక్షర వెలుగు):** విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా రాష్ట్రపతి పదవికి పోటీచేస్తున్న యశ్వంత్ సిన్హా జులై 2న హైదరాబాద్‌కు రానున్నారు. రాష్ట్రంలోని 3 పార్టీల నేతలతో ఆయన విడివిడిగా భేటీ కానున్నట్లు తెలిసింది. టీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్ నేతలతో ఆయన ప్రచార కార్యక్రమం నిర్వహించ నున్నారు. ముందుగా సీఎం కేసీఆర్‌తో భేటీ కానున్నట్లు తెలిసింది. రాష్ట్రపతి ఎన్నికలో ఓటు హక్కు ఉన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు, మజ్లిస్ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం ఎమ్మెల్యేలతో ÷-సిన్హా భేటీ కానున్నారు. ప్రధానిరాష్ట్ర పర్యటనకు ఒకరోజు ముందే సిన్హా తన ప్రచారాన్ని పూర్తి చేసుకోవాలని చూస్తున్నారు.

## తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్




- బిజెపిని చూస్తే టిఆర్ఎస్ వణుకుతోంది
- బిజెపి సమావేశాల తరవాత పెను మార్పులు
- పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, జూన్ 29(అక్షర వెలుగు):** తెలంగాణ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను కోరుకుంటున్నారని బిజెపి ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. ప్రధాని మోడీ బహిరంగ సభ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు వస్తాయన్నారు. సిటీలో ఫ్లెక్సీ రాజకీయాలను చూస్తుంటే కేసీఆర్ అభద్రతా భావం అర్థం అవుతోందన్నారు. కేసీఆర్ కిరాయి రాజకీయ బ్రోకర్లను నమ్ముకున్నారని ఆరోపించారు. ప్రధాని మోడీ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్ ను బీజేపీ కార్యాలయంలో ఆయన విడుదల చేశారు. జులై 2,3 తేదీలలో జరిగే బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలకు అంతా సిద్ధమవుతోంది. వచ్చే అతిథుల కోసం పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తోంది బీజేపీ రాష్ట్ర నాయకత్వం. హెచ్ఐసీసీలోని నోవాటెల్ లో ఈ సమావేశాలు జరుగనున్నాయి. ముఖ్యనేతలు మినహా.. కొంతమంది నేతలు హైదరాబాద్‌కు ముందే రానున్నారు. ఈ క్రమంలో సమావేశానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు రాష్ట్ర నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం ఏకంగా 2

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యకు కెసిఆర్ కృషి

- మన ఊరు మన బడి కార్యక్రమంతో మారుతున్న రూపురేఖలు
- మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి

**నిజామాబాద్, జూన్ 29(అక్షర వెలుగు):** తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా, మౌలిక వసతులకల్పనే లక్ష్యంగా పని చేస్తున్నారని తెలంగాణ విద్యా,మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మన బడికార్యక్రమం ద్వారా కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని అన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మన ఊరు మనబడి, మనబస్తీ మనబడి ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనుల్ని ఆయన పరిశీలించారు. కామారెడ్డిలోని ఆర్ట్స్ అండ్ 2

# సంపాదకీయం

## కష్టాల కొలిమి నుంచి ప్రజలు బయటపడేదెలా !

రూపాయి విలువ రోజురోజుకూ పతనం అవుతోంది. దేశంలో ఆర్థిక దుస్థితిని పరిశీలించి అడ్డుకట్ట వేసే చర్యలు కానరావడం లేదు. ధరలు మోత మోగిస్తున్నాయి. సగటు కుటుంబానికి నెలకు 50వేలు లేనిదే గడవలేని దుస్థితి నెలకొంది. జిఎస్టీలు తగ్గించడం, ఇన్‌కమ్ టాక్స్ పరిమితి పెంచడం, ఉపాధి రంగాలను బలోపేతం చేయడం వంటి అత్యవసర చర్యలపై కేంద్ర,రాష్ట్రాలు దృష్టి సారించడం లేదు. ఆర్థికంగా దేశాన్ని బలోపేతం చేసే చర్యలపై మోడీ ప్రభుత్వం పెద్దగా పట్టించుకోవడం లేదు. కార్పోరేట్లకు అండగా నిలవడం తప్ప ప్రజలకు అండగా ఉండే చర్యలు కానరావడం లేదు. ప్రజలను కష్టాల కొలిమిలోంచి బయటపడేసే చర్యలు కానరావడం లేదు. భారతదేశంలో కరోనా వ్యాప్తి, మరణాల సంఖ్య కారణంగా ప్రజల ఆర్థికస్థితి చితికిపోయింది. పేదలు మరింత పేదలుగా మారారు. అలాగే మధ్య తరగతి ప్రజలు మరింతగా దెబ్బతిన్నారు. ఈ క్రమంలో కరోనా దెబ్బనుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే మెల్లగా బయటకు వస్తున్నారు. ఫోర్త్‌వేవ్ హెచ్చరికలు వస్తున్నా ..సాధారణ కార్యకలాపాలు సాగుతు న్నాయి. ఎవరికి వారు పొట్టకూటి కోసం పనులకు వెళుతున్నారు. కాయకష్టం చేసుకునే వారికి ఢోకా లేకున్నా ఉపాధి, ఉద్యోగ రంగాలు మాత్రం వెక్కిరిస్తున్నాయి. దెబ్బతిన్న రంగాలను గుర్తించి వారిని ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. దెబ్బతిన్న ప్రజలను,రంగాలను గుర్తించి నేరుగా వారిని ఆదుకోవడంలో విఫలం అవుతున్నాయి. ప్రధానంగా లోయర్ మిడిల్ క్లాస్ వాళ్లు బాగా దెబ్బతిన్నారు. ఉద్యోగాలు పోయాయి. ఉపాధి దొరకడం లేదు. ఈ వర్గాలను గుర్తించి వారిని నేరుగా ఆదుకునే చర్యలకు ఉపక్రమించాలి. గతంలో ప్రకటించిన ఆత్మనిర్భర భారత్ ఎవరికి మేలు చేసిందో తెలియదు. పోనీ ఎవరైనా గట్టిగా మాకు ఈ మేలు జరిగిందని చెప్పడం లేదు. నిజానికి సర్వే జరిపించి ఉపాధి, ఉద్యోగాలు కోల్పోయిన వారిని గుర్తించి నేరుగా నగదు బదిలీ పథకం లాంటి చేపడితేనే ప్రజలు మళ్లీ నిలదొక్కుగోలరు. అలాగే బ్యాంకులు ఉదారంగా తక్కు వడ్డీలకు రుణాలు ఇచ్చేలా చూడాలి. చిన్నా చితకా వ్యాపారాలు చేసుకునే వారికి కనీసం కోటి వరకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వగల గాలి. అప్పుడే గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం అవుతుంది. కరోనాతో ఆస్పత్రులకు దోచిపెట్టి, బంధువు లను, అయినవాళ్లను కోల్పోయిన వారికి ఎలాంటి భరోసా కల్పిస్తారన్నది ముఖ్యం. కరోనా రెండో వేవ్‌లో ఆక్సిజన్ సంక్షోభంతో వైద్యరంగం అతలాకుతలమైన సంగతి తెలిసిందే. త్వరలో మూడో వేవ్ వచ్చే అవకాశం ఉందనే అంచనాలూ వెలువడు తున్నాయి. కొవిడ్ ఆస్పత్రులు, అంబు లెన్సులు, మందులు, ఐసీయూ, ఆక్సిజన్ పడకలను పెంచడానికి వెచ్చిస్తామని చెప్పినా ఇప్పుడు ఫోర్త్ వేవ్ వస్తున్న క్రమంలో ఎలాంటి ఆరోగ్య సేవలు అందుతాయో తెలియదు. కొవిడ్‌తో కుదేలైన మరో రంగం పర్యాటకం. ఆస్పత్రులు, నర్సింగ్ హోంలు, క్లినిక్‌లు, మెడికల్ కాలేజీలు ఆక్సిజన్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడానికి తగువిధంగా నిధులు కేటాయించాలి. అయితే ఆత్మనిర్భర భారత్‌తో పాటు ఇప్పటికే ప్రకటించిన ప్యాకేజీలు ఏవీ కూడా సామాన్యులకు దోహదపడవని అర్థం అవుతోంది. సామాన్యులకు మేలు చేసేలా పథకరచన సాగడం లేదు. వ్యక్తులు లేదా కుటంబాలను ఆదుకోవడానికి ఏదో రకమైన వెసలుబాటు ఉండాలి. ఎవరికి వారు కోలుకోవాలంటే ఇప్పటికిప్పుడు సాధ్యం అయ్యేలా లేదు. మరోవైపు ఫోర్త్‌వేవ్ హెచ్చరికలు భయం గొల్పుతున్నాయి. ఇప్పటికే ఆస్పత్రు ల్లో వైద్యం సరిగా చేయడం లేదన్న విమర్శలు మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. కరోనాకు అవసర మైన చికిత్స చేస్తున్నామని అంటున్నా ఆస్పత్రుల తీరు అధ్వాన్నం అంటూ విమర్శలు వస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉన్నది. కరోనా విషయంలో కేవలం ప్రాణభయం మాత్రమే కాదు, ఆర్థిక భయం కూడా మధ్యతరగతి వారిని వేధిస్తున్నది. రోగనిరోధక శక్తిని పెంచే దిశగా ప్రజలు ఎవరికి వారు చర్యలు తీసుకుంటున్న వేళ అవి కూడా భారంగా మారాయి. దేశీయంగా ఉన్న ఆయుర్వేదాన్ని బలోపేతం చేసి, ఔషధాలన్ని పరిశీలించి ప్రయోగించేందుకు కేంద్రం ముందుకు రావాలి. ఈ కష్టాల కొలిమిలోంచి ప్రజలు బయటపడేందుకు వ్యక్తిగత ప్రయోజనాలు సమకూర్చాలి. అప్పుడు దేశీయ ఆర్థికరంగం బలోపేతం కాగలదు. బ్యాంకులను అందుకు సన్నద్ధం చేయాలి. కరోనాను, జాగ్రత్తలను జనం దాదాపుగా మరిచిపోయినట్టుగా వ్యవహరిస్తున్న స్థితిలో ఇప్పుడు మళ్ళీ మాస్కులూ, దూరాల వంటి నిబంధనలను కఠినంగా అమలులోకి తేవలసి వస్తున్నది. విమాన ప్రయాణీకులకు మాస్క్ తప్పనిసరిచేస్తూ, ప్రయాణం అంతా దానిని ధరించాల్సిందేనని డిజీసీఎ ఆదేశాలు జారీ చేసింది. రెండేళ్ళ తరువాత చాలా రాష్ట్రాల్లో స్కూళ్ళను ధైర్యంగా తెరిచారు. ఈ తరుణంలో ఒక్కసారిగా కేసులు పెరగడం పెద్ద సవాలే. కరోనా కారణంగా విద్యార్థులు ఎంతోకాలంగా తరగతి గదుల్లో ప్రత్యక్షంగా కూచొని చదువుకొనే, మిత్రులతో కలసి ఆడుతూపాడుతూ గడపగలిగే అవకా శాన్ని కోల్పోవలసివచ్చింది. ఆన్ లైన్ చదువులన్నవి ఎక్కువమందికి ఎక్కలేదనీ, అందరికీ అందలేదని కూడా తెలిపోయింది. మాస్కులు, దూరాలు, పరిశుభ్రతలకు కట్టుబడుతూ బడులను ధైర్యంగా నడపగలిగే అవకాశం ఈ మారు ఏ మేరకు ఉన్నదీ కొద్దిరోజుల్లోనే బహుశా తేలిపోవ చ్చు. న్యాయస్థానాల్లో దబాయించడం ద్వారానో, అంతర్జాతీయ సంస్థలను హెచ్చరించడం ద్వారానో కరోనా లెక్కలను కప్పిపెట్టవచ్చు నేమో కానీ, పరిస్థితి తీవ్రత ప్రజలకు అర్థంకాకుండా పోదు. అసత్యాలు, అర్థసత్యాలతో ఎప్పటికప్పుడు నెట్టుకురావడం కాక, ప్రజల మనసుల్లో రక్షకులుగా చిరస్థాయిగా నిలిచి పోయేందుకు పాలకులు కృషి చేయాలి. అలాగే ఆర్థికంగా అతిపెద్ద చర్యలకు ఉపక్రమించాలి. ప్రధానంగా ఉపాధిరంగాలను విపరీతంగా ప్రోత్సహించాలి. ప్రజలకు అవసరమైతే వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. చిన్నాచి తకా వ్యాపారాలు, ఉపాధి అవకాశాలకు ప్రోత్సాహకాలు ఇవ్వనతవరకు దేశ ఆర్థికస్థితి కుదుటపడదని గుర్తించాలి.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

## హరితహారం లక్ష్యం కోసం కృషి

మొక్కలు నాటేలా ప్రోత్సాహం



**జనగామ, జూన్ 29(అక్షర వెలుగు):** గతంలో హరితహారంలో దూసుకుని పోయిన జనగామ జిల్లా అధికార యంత్రాంగం రానున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొక్కలు నాటాలని నిర్ణయించింది. గతంలో సీడ్ బాల్స్ విధానంతో మంచి ఫలితాలు సాధించారు. తాజాగా నేరుగానే మొక్కలు నాటేందుకు ఓ వైపు మంత్రి ఎర్రబెల్లి దయకార్ రావు, మరోవైపు కలెక్టర్ అధికారులను ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్నారు. నాటిన మొక్కలను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను కోరారు. నాటిన మొక్కల వివరాలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు అందులో నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఖాళీగా ఉన్న స్థలాల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో మనవంతు బాధ్యతను నెరవేర్చాలని కోరారు. ఇక ఆకుపచ్చని తెలంగాణెళి సీఎం కేసీఆర్ లక్ష్యమని, హరితహారాన్ని ఉద్యమంలా చేపట్టి విస్తృతంగా మొక్కలు నాటాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. పర్యావరణ హితానికే హరితహారం చేపట్టారని, మానవాళి మనుగడకు చెట్లే జీవనాధార మని వివరించారు. హరితహారంలో రాష్ట్ర వ్యాప్తంగా 30వేల కోట్ల మొక్కలు నాటాలన్న లక్ష్యం పెట్టుకు న్నామని, నాటిన మొక్కలన్నీ వందశాతం బతకాలని అధికారులు, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. ఇందులో సర్పంచులు, అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో చెట్లు నరికిన వారికి భారీ జరిమానా విధించాలని ఆదేశించిన మంత్రి, సర్పంచ్‌లు ప్రోత్సహించినా, విషయం తెలిసి పట్టించుకోకపోయినా పదవులు ఊడుతాయని హెచ్చరించారు. మంకీఫుడ్ కోర్టుల ద్వారా కోతులను గ్రామాల్లోకి రాకుండా చూడవచ్చని చెప్పారు. హరితహారానికి గ్రామ పంచాయతీల నుంచి, ఉపాధి హామీ నిధులు కూడా వినియోగించుకోవాలని సూచించారు.

## బిజెపి, కాంగ్రెస్‌లవి బోగస్ మాటలు

(మొదటి పేజి తరువాయి) కావాలంటే కూడా ఇస్తాం. గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నదే సీఎం ఆశయమన్నారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డిని మీరందరు ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి, వరంగల్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, కలెక్టర్ గోపి, సంగెం మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్

(మొదటి పేజి తరువాయి) 34 కమిటీలను ఏర్పాటు చేశారు. వీరంతా ఆయా పనుల్లో బిజీగా ఉన్నారు. ప్రధానంగా టూరిజం, వంటల కమిటీలు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. నేషనల్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌కు వచ్చే గెస్టులకు.. తెలంగాణ వంటకాలను పెట్టాలని నిర్ణయించారు. అంతేగాకుండా.. తెలంగాణ, ఏపీ టూరిజం ప్లేసులను కూడా చూపించాలని భావిస్తున్నారు.

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యకు కెసిఆర్ కృషి

(మొదటి పేజి తరువాయి) సైన్స్ కళాశాలలో రూఫ్ వాటర్ ప్రూఫింగ్ పనుల్ని పరిశీలించిన అనంతరం నిజామాబాద్ పట్టణం, ముబారక్ నగర్ లోని , దుబ్బాలోని ఉన్నత పాఠశాల, నందిగుట్ట నాగారంలో 20 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మైనారిటీ గురుకుల పాఠశాల భవనంని సందర్శించి పనుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కరోనా మహమ్మారి వల్ల ఆర్థికంగా ఎన్నోఒడిదుడుకులు ఎదురైనప్పటికి కేసీఆర్ విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్రంలోని 26వేల పాఠశాలలో 7238 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టారన్నారు.అందులో భాగంగానే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఎంపిక చేయబడిన 758 పాఠశాల్లో 354 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి పేద విద్యార్థికి కార్పొరేట్ స్థాయి విద్య,మౌలిక వసతులు కల్పించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సైతం స్వాగతించి పెద్ద ఎత్తున పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు చేర్పించడం ఆనందంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయులు, ఎస్ఎం సి కమిటీ సభ్యులు ఇంకా పెద్దఎత్తున తల్లిదండ్రులను ప్రోత్సహించాలని సూచించారు.

## టైలర్ హత్యకేసును ఎన్ఐఎకు అప్పగింత

(మొదటి పేజి తరువాయి) కన్హయ్య లాల్‌కు నా నివాళులు అర్పిస్తున్నాను,అతని ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను అని సువేందు పోస్టు పెట్టారు. రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్‌లో జరిగిన టైలర్ హత్య కేసును జాతీయ దర్యాప్తు సంస్థకు అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. దర్జీ కన్హయ్యలాల్‌ను ఇద్దరు ఆగంతకులు కత్తితో దాడి చేసి చంపిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనలో తీవ్రవాదులు లేదా ఉగ్రవాదుల హస్తం ఉందా లేదా తేల్చేందుకు కేసును ఎన్ఐఏకు అప్పగించారు. విదేశీ కుట్ర కోణాన్ని కూడా ఆ దర్యాప్తు సంస్థ పరిశీలించ నున్నది. దర్యాప్తు అంశంపై ఇవాళ కేంద్ర హోంశాఖ ఓ ట్వీట్ కూడా చేసింది. కన్హయ్యలాల్ హత్య నేపథ్యంలో ఉదయ్‌పూర్‌లో కర్ఫ్యూ విధించారు. రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ విధించారు. రాబోయే 24 గంటల పాటు ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేశారు. ఉదయ్‌పూర్ టైలర్ హత్య కేసుపై దేశవ్యాప్తంగా స్పందన పెరిగిపోతుండగా.. మరోవైపు చర్చ కూడా విపరీతంగా నడుస్తోంది. ఈ తరుణంలో.. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ స్పందించింది. బుధవారం ఉదయం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ ఘటనలో ఉగ్రకోణం అనుమానాలు వ్యక్తం అవుతున్నందున.. జాతీయ దర్యాప్తు సంస్థ(ఔఎం) విచారణకు ఆదేశించింది. టైలర్ కన్హయ్య లాల్ హత్యోదంతం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. కస్టమర్లలాగా నటిస్తూ కొలతలు ఇస్తుండగానే.. కన్హయ్య గొంతు కోసి హత్య చేస్తూ వీడియో వైరల్ చేయడం, ఆపై ప్రధానికి సైతం హెచ్చరికలు జారీ చేసిన వీడియోలు వైరల్ కావడం తెలిసిందే. ప్రవక్తపై నూపర్ కామెంట్ల వివాదం తర్వాత.. నూపుర్‌కు మద్ధతుగా కన్హయ్య పోస్టులు పెట్టినందుకే ఈ హత్య జరిగినట్లు నిందితుల వీడియో ద్వారా స్పష్టమైంది. మరోవైపు .. సదరు వీడియోలను తొలగించాలంటూ సోషల్ మీడియా ఎ÷–లాట్‌ఫామ్‌లకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఇంకోవైపు ఉగ్ర కోణం నేపథ్యంలోనే కేంద్ర హోం శాఖ ఎన్ఐఏ దర్యాప్తునకు ఆదేశించినట్లు స్పష్టం అవుతోంది. ఈ మేరకు హోం మంత్రిత్వ శాఖ ట్విటర్‌లో ప్రకటించింది కూడా. ఏదైనా సంస్థ ప్రమేయం, అంతర్జాతీయ లింకులు క్షుణ్ణంగా పరిశోధించబడతాయి అని ట్వీట్‌లో పేర్కొంది.ఇక ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే డిప్యూటీ ఐజీ స్థాయి అధికారితో పాటు ఎన్ఐఏ బృందం ఒకటి మంగళవారమే ఉదయ్‌పూర్‌కు చేరుకుని పరిశీలించింది. తాజా సమాచారం ప్రకారం.. చట్టవిరుద్ధమైన కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఉదయ్‌పూర్ ఘటనపై ఎన్ఐఏ బృందం కేసు నమోదు చేయొచ్చని తెలుస్తోంది.



## సామాన్యులపై మరింత జిఎస్టీ భారం

(మొదటి పేజి తరువాయి) చేసిన సిఫారసులను జీఎస్టీ కౌన్సిల్ ఆమోదించింది. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ ను కేంద్ర ఆర్థికశాఖ విడుదల చేయనుంది. ఆ వెంటనే ఆయా డెయిరీ, వ్యవసాయ ఉత్పత్తులకు జీఎస్టీ వర్తించనుంది. ప్రస్తుతం బ్రాండెడ్, ప్యాకేజ్డ్ ఫుడ్ ఐటమ్స్ పై 5 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్నారు. అన్ లేబుల్డ్ వస్తు ఉత్పత్తులకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఉంది. సామాన్యులు ఎక్కువగా వినియోగించే బడ్జెట్ హోటళ్లపైనా జీఎస్టీ బాదుడు తప్పేలా లేదు. ఒక రాత్రికి రూ.1000 కంటే తక్కువ రెంట్ ఉండే హోటల్ గదుల అద్దెలను, ఒక రోజుకు రూ.5వేల కంటే రెంట్ ఎక్కువుండే ఆస్పత్రి గదుల అద్దెలను 12 శాతం జీఎస్టీ శ్లాబ్ లోకి చేర్చే ప్రతిపాదనలను కూడా కౌన్సిల్ ఆమోదించింది. ఆన్ లైన్ గేమ్స్, క్యాసినో, హార్స్ రేసింగ్‌లలో ఆటగాళ్లు చెల్లించే ఎంట్రీ ఫీజుపై 28 శాతం జీఎస్టీ విధించే ప్రతిపాదనపైనా కౌన్సిల్ భేటీలో కీలక చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

## ఏజెన్సీ రైతులను ఆదుకోవాలి



(మొదటి పేజి తరువాయి) గ్రామంలో వంద శాతం దళిత బంధు అమలు చేయాలని, దీంతో చదువుకున్న నిరుద్యోగులు, రైతులకు ఉపాధి లభిస్తుందని వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని ఈ ప్రాంత ఎస్సీ రైతులు, నిరుద్యోగులు కోరుతున్నారు.ఏజెన్సీ ప్రాంతంలోని రైతులు ఇంకా వ్యవసాయ పనులు మొదలు పెట్టలేదు. చేపోడు భూములను సాగు చేయని దుస్థితి ఏజెన్సీ రైతులది. గతేడాది వర్షాలు అధికంగా పడడంతో దిగుబడి సరిగా రాలేదు. దీంతో చేసిన అప్పులు తిరిగి చెల్లించలేక పోయారు. ఈ కారణంగా ఈ ఏడాది అప్పులు ఇచ్చే వారు కరువయ్యారు. ఈ క్రమంలో తమకున్న పోడు భూములను సాగు చేయలేక పోతున్నామని ఏజెన్సీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నేటి నుంచి బోనాల జాతర

(మొదటి పేజి తరువాయి) నుంచి గోల్కొండలో బోనాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు ప్రభుత్వం, ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. నేటి నుంచి జూలై 28 వరకు కోటలో బోనాలు కొనసాగనున్నాయి. గురువారం ఉదయం 11:30కి లంగర్ హౌజ్‌లో మంత్రులు అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. 12 గంటలకు బడా బజార్ నుంచి అమ్మవారి విగ్రహాల ఊరేగింపు మొదలు కానుంది. కరోనా కారణంగా బోనాల్లో భక్తులను అనుమతించలేదు. ప్రస్తుతం కరోనా వైరస్ ఉధృతి తక్కువగా ఉండడంతో బోనాల జాతరకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. నియమ, నిబంధనల మధ్య బోనాలు నిర్వహించుకోవాలని ప్రభుత్వం సూచించింది. గోల్కొండ ఖిల్లాలో ఉన్న జగదాంబికా అమ్మవారికి తరతరాలుగా కుమ్మరి వంశస్తులైన ఆడవారు తాము తయారు చేసిన మట్టి కుండలో బోనాన్ని వండుతారు. మగవారు వెదురుతో తయారు చేసిన తొ÷–టటెలకు రంగురంగుల కాగితాలు అతికిస్తారు. లంగర్ హౌస్ ప్రాంతం నుంచి ఊరేగింపుగా వచ్చి బోనాన్ని తీసుకుని గోల్కొండ కోటపై ఉన్న అమ్మవారికి మొట్టమొదట సమర్పిస్తారు. దీంతో తెలంగాణ అంతటా బోనాల జాతర మొదలవుతుంది. తరువాత ఆ కుమ్మరి వంశస్తులు భక్తులకు బొట్టు పెడుతూ అర్చనలు చేస్తూ అక్కడే పూజారులుగా ఉంటారు. బోనం సమర్పించాక వారికి కట్నకానుకలు అందించి ఆశీర్వాదం తీసుకుంటే తమ కుటుంబానికి బర్కత్ అని ప్రజలు నమ్ముతారు. ఈక్రమంలో జూలై 17న ఉజ్జయిని మహంకాళి బోనాలు, 18న రంగం, భవిష్యవాణి. 24న భాగ్యనగరంలో బోనాలు, 25న దేవాలయాల ఘట్టాల ఊరేగింపు నిర్వహిస్తారు.

## ఆగస్ట్ 6న ఉపరాష్ట్రపతి ఎన్నిక

షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

ఆగస్ట్ 10న ముగియనున్న వెంకయ్య పదవీకాలం

రాష్ట్రపతి అభ్యర్థికి ముగిసిన నామినేషన్ల ఘట్టం

**న్యూఢిల్లీ, జూన్ 29(అక్షర వెలుగు):** రాష్ట్రపతి ఎన్నికకు రంగంసిద్ధం అవుతున్న వేళ..16వ ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. జులై 5న నోటిఫికేషన్ విడుల చేయనున్నట్లు చెప్పింది. ఆ రోజు నుంచే ప్రారంభంకానున్న నామినేషన్ల దాఖలు పక్రియ జులై 19తో ముగియనుంది. 20న అధికారులు వాటిని పరిశీలించనున్నారు. 22వ తేదీ వరకు నామినేషన్ల విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించారు. ఆగస్ట్ 6న ఎన్నిక జరుగనుంది. ఒకరికి మించి అభ్యర్థులు పోటీలో ఉంటే ఆగస్టు 6న ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉపరాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ జరగనుంది. అదే రోజు ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదవీకాలం ఆగస్టు 10తో ముగియనుంది. కొత్త ఉపరాష్ట్రపతి ఆగస్టు 11న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఉపరాష్ట్రపతిని ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకోనుంది. 233మంది రాజ్యసభ సభ్యులతో పాటు 12మంది నామినేటెడ్ సభ్యులు, 543మంది లోక్‌సభ ఎంపీలతో కలుపుకొని మొత్తం 788మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఇదిలావుంటే రాష్ట్రపతి ఎన్నిక నామినేషన్ గడువు 29న బుధవారంతో ముగిసింది. భారత 16వ రాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం జూన్ 15న నోటిఫికేషన్ జారీ చేయగా.. ఆ రోజు నుంచే నామినేషన్ల పక్రియ ప్రారంభమైంది. బుధవారంతో గడువు ముగియడంతో గురువారం నామినేషన్లు పరిశీలించనున్నారు. జులై 2 వరకు నామినేషన్లు ఉపసంహరించుకునే అవకాశం కల్పించారు.జులై 18వ తేదీన రాష్ట్రపతి ఎన్నిక జరుగనుండగా.. 21న ఓట్లను లెక్కిస్తారు. కొత్త రాష్ట్రపతి జులై 25న ప్రమాణస్వీకారం చేస్తారు. ప్రస్తుత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పదవీకాలం జులై 24తో ముగియనుంది. ఎన్డీయే తరఫున ద్రౌపది ముర్ము, విపక్షాల తరఫున కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా రాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలిచారు. ఇప్పటికే వీరిరువురు తమ నామినేషన్లు దాఖలు చేశారు. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ రాష్ట్రపతిని ఎన్నుకుంటుంది. పార్లమెంట్ హౌస్, రాష్ట్రాల శాసనసభల్లో రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగుతుంది. ఓటర్లకు పార్టీలు విప్ జారీచేసే అవకాశం లేదు.

## బీజేపీ ప్రభంజనాన్ని ఆపడం కేసీఆర్ వల్ల కాదు

టిఆర్ఎస్‌కు పాతరేసి అక్రమ సంపాదన కక్కిస్తాం

ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలన్న ఈటెల



**హైదరాబాద్, జూన్ 29(అక్షర వెలుగు):** బీజేపీ ప్రభంజనాన్ని ఆపడం కేసీఆర్ జేజమ్మ వల్ల కూడా కాదని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. టీఆర్ఎస్‌ను పాతరేసి, సీఎం కేసీఆర్ దోచుకున్న లక్షల కోట్లను కక్కిస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చెప్పే మాటలకు చేతలకు పొంతన ఉండదని, ఆయనో పెద్ద అబద్దాలకోరని ఈటల విమర్శించారు. ప్రజల చెమట బిందువులను దోచుకుతిన్న కేసీఆర్ తత్వమేంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని అన్నారు. ఐదేళ్లు గడిచినా కేసీఆర్ సర్కారు కొత్త పింఛన్ల ఊసే ఎత్తడంలేదని ఈటల మండిపడ్డారు. హుజూరాబాద్?లో తనను ఓడించేందుకు అమలుచేసిన దళితబంధు పథకాన్ని రాష్ట్రమంతటా అమలుచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అతి తక్కువ కాలంలో అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్ సర్కారుదని ఈటల ఆరోపించారు. మద్యానికి బానిసైన రాష్ట్రంగా తెలంగాణను మార్చారని మండిపడ్డారు. ప్రజలు అసహ్యించుకుంటున్నా.. రూ.33 కోట్లు ఖర్చు పెట్టి ఫ్లెక్సీలు పెట్టుకున్నాడని విమర్శించారు. కేసీఆర్ ఫొటో ఫ్లెక్సీల్లో ఉంటే.. మోడీ జనం గుండెల్లో ఉన్నారని ఈటల అభిప్రాయపడ్డారు. బుడ్డపార్టీ టీఆర్ఎస్‌కు బీజేపీని ఆపే శక్తి లేదని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కేసీఆర్ కు వేసినట్లేనన్న ఈటల.. అందుకు రాహుల్ గాంధీ, కేటీఆర్ చెట్టాపట్టాలేసుకుని తిరగడమే నిదర్శనమని అన్నారు. బీజేపీకి ఎప్పుడు ఏం చేయాలో తెలుసన్న ఆయన.. జులై 3న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కాళోజీ వర్సిటీ ముందు పిజి విద్యార్థుల ఆందోళన

**వరంగల్, జూన్ 29(అక్షర వెలుగు):** కాళోజి వైద్య విశ్వవిద్యాలయం ముందు పీజీ డాక్టర్లు బుధవారం ఆందోళనకు దిగారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ పీజీ సీట్లు రద్దు చేయడంతో ఎంఎన్ఆర్, మహావీర్ కాలేజీ విద్యార్థులు విశ్వవిద్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఇతర వైద్య కళాశాలలో భర్తీ చేయాలంటూ డిమాండ్ చేశారు. వీసీ ఛాంబర్‌ను వైద్య విద్యార్థులు ముట్టడించారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ పీజీ సీట్లు రద్దుతో 139 విద్యార్థులు భవిష్యత్తు అంధకారంలో పడనుందని, నేషనల్ మెడికల్ కౌన్సిల్ భర్తీ చెయ్యాలని ఉత్తరాలు జారీచేసిన వైద్య విశ్వవిద్యాలయం పట్టించుకోలేదని విద్యార్థులు చెబుతున్నారు.

## దళితులు ఆర్థికంగా ఎదుగాలన్నదే లక్ష్యం

కెసిఆర్ ఆకాంక్షలకు అనుగుణంగా ఎదగాలి

దళిత బంధు కింద యూనిట్లు పంపిణీ చేసిన పువ్వాడ



**ఖమ్మం, జూన్ 29(అక్షర వెలుగు):** దళితులు ఆర్థింకాగా ఎదుగాలని సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రశేపెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. జిల్లాలోని చింతకాని మండలం నాగులవంచ, కోదుమూరు గ్రామంలో లబ్దిదారులకు దళిత బంధు పథకం ద్వారా మంజూరైన జేసీబీలు, ట్రాక్టర్లు, ట్రాలీ ఆటోలు, ట్రాలీ జీప్ లు తదితర యూనిట్స్ ను మంత్రి పంపిణి చేశారు. తొలుత గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభించారు. హార్వెస్టర్ ను నడిపి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. చింతకాని మండలంలో దళితబంధును పూర్తి స్థాయిలో అమలు చేయడం చారిత్రాత్మకం అన్నారు. కేవలం రెండు నెలల కాలంలో పథకం అమలుకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఎంతో కృషి చేసిన అధికారులను మంత్రి పువ్వాడ అభినందించారు. దళితులు కూలీల స్థాయి నుంచి యజమానులుగా నిలిచి మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగడం గర్వకారణమన్నారు. ప్రయోగాత్మంగా ముందుగా నియోజకవర్గానికి 100 చొప్పున దళిత బందు అమలు చేశామని, రానున్న రోజుల్లో ప్రతి దళిత కుటుంబాలకు ఈ పథకాన్ని వర్తింపజేస్తామన్నారు. ఈ విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, విత్తనభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, అదనపు కలెక్టర్ స్నేహలత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఏలూరి శ్రీనివాస రావు, జెడ్పీ సీఈవో అప్పారావు , ఆర్డీవో రవీంద్రనాథ్ తదితరులు ఉన్నారు.

## ఎయిర్‌పోర్టులో ప్రయాణికుడి నుంచి బంగారం స్వాధీనం

**హైదరాబాద్, జూన్ 29(అక్షర వెలుగు):** శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ లో మరోసారి భారీగా బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. అక్రమ బంగారం తరలిస్తున్న ప్రయాణికుడిని అరెస్ట్ చేశారు. వ్యక్తి నుంచి సుమారుగా 220 గ్రాముల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మేకప్ కిట్, కుర్త బటన్స్‌లలో బంగారం స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడ్డాడు. ప్రయాణికుడిని అదుపులోకి తీసుకుని కస్టమ్స్ అధికారులు విచారిస్తున్నారు.

# మహారాష్ట్రలో తుది అంకానికి రాజకీయం

**బల నిరూపణ చేసుకోవాలని సిఎం ఉద్ధవ్‌కు గవర్నర్ ఆదేశం**
**బల నిరూపణ కోసం నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం**
**గౌహతి నుంచి ముంబై చేరుకోనున్న షిండే వర్గం ఎమ్మెల్యేలు**
**గవర్నర్ ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంలో శివసేన పిటిషన్**

**ముంబయి, జూన్ 29(అక్షర వెలుగు):** మహారాష్ట్ర రాజకీయ పరిణామాలు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. మహారాష్ట్ర రాజకీయ సంక్షోభం.. చివరి అంకానికి చేరుకున్నట్లు కనిపిస్తోంది. భాజపా నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి ఫడణవీస్ ఎంట్రీతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గురువారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. మెజారిటీని నిరూపించుకోవాలని సీఎం ఉద్ధవ్ ఠాక్రేను గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ ఆదేశించారు. ఈ మేరకు లేఖ రాశారు. దీంతో శిందే వర్గం ఎమ్మెల్యేలు గురువారం గువాహటి నుంచి ముంబయి చేరుకోనున్నారు. సీఎం ఉద్ధవ్ ఠాక్రేను బలపరీక్షకు ఆదేశించాలని భాజపా నేత దేవేంద్ర ఫడణవీస్ గవర్నర్‌ను కోరిన కొద్ది గంటల్లోనే ఈ పరిణామం జరగడం గమనార్హం. అయితే బుధవారం ఉదయం తిరుగుబాటు నాయకుడు ఏక్‌నాథ్ షిండే కీలక ప్రకటన చేశారు. గురువారం ఉదయం తిరుగుబాటు ఎమ్మెల్యేలతో కలిసి ముంబయికి చేరుకుంటానని చెప్పారు. అఘాడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలపరీక్షలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. దాదాపు వారం రోజులు తర్వాత షిండే వర్గం ఎమ్మెల్యేలు గువాహటి నుంచి బయటికి వచ్చారు. గువాహటిలోని కామాఖ్య ఆలయాన్ని దర్శించుకున్నారు. మహారాష్ట్ర ప్రజల సంతోషం కోసం ప్రార్థించానని షిండే తెలిపారు. అ సమయంలోనే గురువారం ముంబయి వెళ్తామని ఆయన వెల్లడించారు. బలపరీక్ష నిరూపణకు గవర్నర్ ఆదేశించినా.. అఘాడీ సర్కారు మాత్రం అందుకు సిద్ధంగా ఉన్నట్లు కనపడటం లేదు. బలపరీక్ష నిరూపణను వాయిదా వేసేందుకు న్యాయ మార్గాలను అన్వేషిస్తోంది. ఈ నేపథ్యంలో గవర్నర్ ఆదేశాలను సవాల్ చేస్తూ.. మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గవర్నర్ నిర్ణయాన్ని శివసేన ఎంపీ సంజయ్‌రౌత్ మండిపడ్డారు. బలనిరూపణ ఆదేశాలను సవాల్ చేస్తూ.. సుప్రీం కోర్టుకు వెళ్తామని స్పష్టం చేశారు. 16 మంది ఎమ్మెల్యేల అనర్హత అంశం సుప్రీం కోర్టులో పెండింగ్?లో ఉందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో బలనిరూపణ చట్టవిరుద్ధం అన్నారు. ఇదిలా ఉంటే.. బలపరీక్ష నిరూపణకు గవర్నర్ ఆదేశించిన నేపథ్యంలో భాజపా తమ ఎమ్మెల్యేలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పార్టీ ఎమ్మెల్యేలందరూ బుధవారం సాయంత్రం లోపు ముంబయిలోని తాజ్ హోటల్‌కు రావాలని ఆదేశించింది.అధికార మహా వికాస్ అఘాడీ కూటమిలోని శివసేనకు 55, ఎన్సీపీకి 53, కాంగ్రెస్‌కు 44 మంది శాసన సభ్యులు ఉన్నారు. ప్రతిపక్షం భాజపాకు 106 మంది ఎమ్మెల్యేలున్నారు. అయితే శిందే తిరుగుబాటుతో.. ఆయన వెంట 39 మంది శివసేన ఉన్నట్లు తెలుస్తోంది. కొందరు స్వతంత్రులు షిండే వర్గంలో ఉన్నారు. అసెంబ్లీలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గానూ.. 287 మంది సభ్యులున్నారు. శివసేన అసమ్మతి నేతలు 39 మంది గురువారం సభకు హాజరుకాకపోతే అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 248కి తగ్గనుంది. ఈ క్రమంలో ఠాక్రే తన బలాన్ని నిరూపించుకోవాలంటే 125 మంది సభ్యుల మద్దతు అవసరం అవుతుంది. ప్రస్తుతం మహా వికాస్ అఘాడీ కూటమి సంఖ్యా బలం 113 మాత్రమే. ఈ పరిస్థితుల్లో బలపరీక్ష ఎదురైతే ఠాక్రే సర్కారు కుప్పకూలే ప్రమాదం ఉంది. శివసేన పార్టీలో ఏక్ నాథ్ షిండే నేతృత్వంలో ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసిన నేపథ్యంలో గురువారం మహారాష్ట్ర అసెంబ్లీలో బలపరీక్ష జరగనుంది. మహారాష్ట్ర గవర్నర్ భగత్ సింగ్ కోష్యారి ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరేను మెజారిటీ నిరూపించుకోవాలని కోరారు. గురువారం సాయంత్రం 5 గంటలకు సభలో మెజారిటీ నిరూపించుకోవాలని ఉద్ధవ్ ఠాక్రేను మహారాష్ట్ర గవర్నర్ భగత్ సింగ్ కోష్యారీ కోరారు.ఈ అసెంబ్లీ సమావేశాన్ని వీడియోలో రికార్డ్ చేయాలని గవర్నర్ ఆదేశించారు.గురువారం ఉదయం 11 గంటలకు సమావేశమయ్యే ఏకైక అజెండా ఫ్లోర్ టెస్ట్ అని గవర్నర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రస్తుత రాజకీయ దృశ్యం చాలా కలవరపెడుతోంది. 39 మంది ఎమ్మెల్యేలు మహారాష్ట్ర వికాస్ అఘాడి ప్రభుత్వం నుంచి వైదొలగాలని ఆకాంక్షించారు. ఏడుగురు స్వతంత్ర ఎమ్మెల్యేలు కూడా తమ మద్దతును ఉపసంహరించుకుంటున్నట్లు ఈమెయిల్ ద్వారా లేఖ పంపారు. ప్రతిపక్ష నాయకుడు కూడా కలుసుకున్నారు... ప్రస్తుతం ఉన్న పరిస్థితిని నాకు వివరించి, ఫ్లోర్ టెస్ట్ కోసం అడిగారని గవర్నర్ కోష్యారి వివరించారు. అధికార పక్షం శివసేన.. తాజాగా సుప్రీం కోర్టును ఆశ్రయించింది. బలపరీక్షపై గవర్నర్ భగత్‌సింగ్ కోష్యారి ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ.. పార్టీ చీఫ్ విప్ సునీల్ ప్రభు బుధవారం ఉదయం ఈ పిటిషన్ దాఖలు చేశారు. శివ సేన దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు అంగీకరించింది కోర్టు. జస్టిస్ సూర్యకాంత్, పర్దివాలా నేతృత్వంలోని బెంచ్ సాయంత్రం విచారణ చేపట్టనుంది. గవర్నర్ ఆదేశాలపై సుప్రీంను ఆశ్రయిస్తామని శివ సేన కీలక నేత సంజయ్ రౌత్ ప్రకటించిన కాసేపటికే ఈ పరిణామం చోటు చేసుకోవడం విశేషం. బలపరీక్ష నిర్వహించకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని సుప్రీంలో శివసేన అభ్యర్థిస్తోంది. ఈ మేరకు పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తున్నట్లు పేర్కొంది. ఇదిలా ఉంటే.. ఎట్టిపరిస్థితుల్లో గురువారం బలపరీక్ష చేపట్టి తీరాలని ఉద్ధవ్‌థాక్రే సర్కార్‌ను ఆదేశించారు గవర్నర్ భగత్‌సింగ్ కోష్యారి. ఇందుకోసం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అసెంబ్లీ కార్యదర్శికి రాజేంద్ర భగవత్‌కు బుధవారం ఉదయం గవర్నర్ లేఖరాశారు. గురువారం సాయంత్రం లోగా.. అసెంబ్లీలో బలనిరూపణ పరీక్ష పూర్తి చేయాలని, అందుకు సంబంధించిన రికార్డులను భద్రపర్చాలని గవర్నర్ ఆదేశాల్లో స్పష్టంగా ఉంది.

# కొండా చేరికకు లైన్ క్లీయర్

**నేడోరేపో బిజెపిలోకి మాజీ ఎంపి**

**హైదరాబాద్, జూన్ 29 (అక్షర వెలుగు):** మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరెడ్డి బీజేపీలో చేరేందుకు లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చుగ్, బండి సంజయ్ తో దాదాపు 45 నిమిషాలు కొండా భేటీ అయ్యారు. సమావేశంలో డైరెక్ట్ గా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో మాట్లాడించారు రాష్ట్ర నేతలు. మంచి రోజు చూసుకొని పార్టీ అధ్యక్షుడు నడ్డా సమక్షంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి బీజేపీలో చేరనున్నట్లు తెలుస్తోంది. బీజేపీలోకి చేరాలని తరుణ్ చుగ్, సంజయ్ తన ఇంటికి వచ్చి కోరారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లోనే జాయిన్ కావాలా తర్వాత జాయిన్ కావాలా అనే విషయంపై ఆలోచిస్తున్నానని చెప్పారు. 2013లో కేసీఆర్ ఆహ్వానం మేరకు టీఆర్ఎస్‌లో చేరిన కొండా విశ్వేశ్వరరెడ్డి.. 2018లో టీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. కిందటి ఏడాది మార్చిలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు.

# కన్న ఊరి రుణం కొంచమైనా తీర్చుకుంటా

**నిత్యం ప్రజా సేవలోనే రవణ మోని జంగయ్య**



**ఇబ్రహీంపట్నం, జూన్ 29(అక్షర వెలుగు):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలో దండుమైలారం గ్రామానికి చెందిన శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రవణ మోని జంగయ్య విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, పుట్టిన ఊరు రుణం తీర్చుకోవడం కోసం ఏదో ఒకటి చేయాలని చిన్ననాటి నుండి అదే తపనతో గ్రామానికి నిత్యం సేవలందిస్తున్న జంగయ్య విద్యార్థులకు సైతం క్రీడా నైపుణ్యతకు తోడ్పాటును అందిస్తున్న రవణ మోని జంగయ్య గ్రామంలో హరిజన బస్తీలో అంగన్వాడి కేంద్రానికి మౌలిక సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో తన సొంత ఖర్చుతో నాలుగు లక్షల రూపాయల వ్యయంతో ప్రహరి గోడ నిర్మాణం చేపడుతున్నాని రవణ మోని జంగయ్య అన్నారు. ఊరికి సేవ చేయడంలో ఉన్న ఆనందం ఎక్కడ దొరకదని తను సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో ఎవరికైనా ఎటువంటి ఆపద వచ్చినా ఎల్లప్పుడూ మీ ముందు నేను ఉంటానని గ్రామస్తులకు తెలియజేశారు. ఆనాడు చదువులు గొప్పోళ్ళకే ఉండేదని అప్పట్లో స్తోమత లేక స్కూల్‌లకు వెళ్లే పరిస్థితి ఉండేది కాదన్నారు. పేద విద్యార్థులు చదువుకోలేని, చదివించ లేని తల్లిదండ్రులు ఉంటే తన ద్వారా చదువుపిస్తానని తెలిపారు.

# చేపలు, రొయ్యల పెంపకానికి కార్యాచరణ

**పోచంపాడ్ ఫాంలో చేపల ఉత్పత్తికి ప్రణాళిక**

**జిల్లా మత్స్యశాఖ ఏడీ రాజారామ్ నర్సయ్య**

**నిజామాబాద్, జూన్ 29 (అక్షర వెలుగు):** జిల్లాలోని పోచంపాడ్ ఫాంలో చేపల ఉత్పత్తి చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు మత్స్యశాఖ కమిషనర్ కూడా ఉత్తర్వులను జారీచేశారు. మిగతా చేప పిల్లలను టెండర్‌లను పిలిచి వారి ద్వారా తెప్పించి వేయించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. చేప పిల్లలే కాకుండా వందశాతం సబ్సిడీ కింద రిజర్వాయర్‌లో రొయ్యలను కూడా వేస్తున్నారు. ఈ రొయ్యలను తీసుకువచ్చే స్పాన్ సరైన విధంగా లేకపోవడం వల్ల వీటి ఉత్పత్తి తక్కువగా వస్తుంది. రొయ్యల స్పాన్ కోసం డబ్బు లను ఎక్కువగానే ఖర్చుపెట్టినా చేప పిల్లలలాగా లాభం ఉండడంలేదని మత్స్యకారులు వాపోతు న్నారు.ఈ సంవత్సరం కూడా వర్షాలు పడి చెరువులు నిండగానే చేప పిల్లలను వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా మత్స్యశాఖ ఏడీ రాజారామ్ నర్సయ్య తెలిపారు. ఎస్సారెస్పీ ఫాంలో కొంత చేప పిల్లలను ఉత్పత్తి చేస్తున్నామని మిగతా వాటికి ఆదేశాలు ఇవ్వగానే టెండర్‌లను పిలిచి ఖరారు చేస్తామన్నారు. వర్షాలు పడి చెరువులు నిండగానే వీటిని విడుదల చేస్తామని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ చేప పిల్లలను టెండర్‌లు పిలిచి కాంట్రాక్ట్ పొందినవారి ద్వారా తీసుకువచ్చి వేస్తున్నారు. ఈ కాంట్రాక్ట్ తీసుకున్న వ్యక్తులు ఆలస్యంగా తీసుకురావడం వల్ల గత సంవత్సరం కొంత సమయం గడిచిన తర్వాత ఆగస్టు, సెప్టెంబరు నెలలో వేయడం వల్ల చేపల సైజు ఎక్కువగా రాలేదు. అనుకున్న విధంగా ఎదగలేదు. కొన్ని చెరువుల్లో తక్కువ వేయడం వల్ల చేపల దిగుబడి పెరగలేదు. కొన్ని చెరువుల పరిధిలో మత్స్యకారు లకు అధిక ఆదాయం వచ్చినా మరికొన్ని చెరువుల్లో తక్కువగా వచ్చింది. జిల్లా వ్యాప్తంగా 1043 చెరువులు..జిల్లాలో మొత్తం 1043 చెరువులు ఉన్నాయి. వీటి పరిధిలో 324 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాల పరిధిలోనే మత్స్యకారులు ఉన్నారు. ఈ చెరువులను కూడా వీరే ఆధారపడి జీవిస్తున్నారు. వర్షాలు మొదలవడంతో మత్స్యశాఖ అధికారుల చేప పిల్లల విడుదల కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో ప్రతి సంవత్సరంలాగానే మత్స్యకారుల అభివృద్ధికోసం ఈ సంవత్సరం కూడా ఉచితంగా చేప పిల్లలను చెరువుల్లో వేసేందుకు నిర్ణయించారు. వీటితో పాటు ఎంపిక చేసిన వాటిల్లో రొయ్యలను కూడా వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో కొన్నింటిని ఉత్పత్తి చేయడంతో పాటు మిగతావాటిని టెండర్‌ల ద్వారా తీసుకువచ్చి జిల్లాలోని చెరువులలో వేసేందుకు నిర్ణయించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని శాఖ అధికారులు చేప పిల్లల విడుదల కోసం తగిన ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లాలో ఏడేళ్లుగా చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేస్తున్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం జిల్లాలోని నీళ్లు ఉండే చెరువుల్లో వీటిని వేస్తున్నారు. వర్షాకాలంలో వరదలు బాగా వచ్చి చెరువులు నిండిన తర్వాత జూలై, ఆగస్టు నెలల్లో వీటిని వేస్తున్నారు. ఫిబ్రవరి, మార్చి నాటికి ఈ చేప పిల్లలు పెరిగి మత్స్యకారులకు ఆదాయ వనరుగా మారుతోంది. ప్రతి గ్రామం పరిధిలో చెరువుల్లో వేయడం వల్ల మత్స్యకారులకు ఈ చేపల ద్వారా లక్షల ఆదాయం సమకూరుతోంది. గత సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా జిల్లాలో ఈ చేప పిల్లలను వేసేందుకు నిర్ణయించారు. జిల్లాలోని 1009 చెరువుల్లో వీటిని వేసేందుకు నిర్ణయం తీసుకున్నారు.

# గిరిజన మహిళను రాష్ట్రపతి చేయడం బిజెపికే సాధ్యం

**ప్రధాని మోడీ సభకు భారీగా తరలిరావాలి: వివేక్**



**పెద్దపల్లి, జూన్ 29 (అక్షర వెలుగు):** దేశ చరిత్రలో ఒక గిరిజన మహిళను రాష్ట్రపతి చేయడం బీజేపీకే సాధ్యం అవుతోందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇస్తానని.. 12? రిజర్వేషన్ కల్పిస్తానని చెప్పి గిరిజనులను సీఎం కేసీఆర్ మోసం చేశారన్నారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి మోడీ కంకణం కట్టుకున్నారని చెప్పారు. రామగుండ ఎరువుల ఫ్యాక్టరీ.. రీ ఓపెన్ కోసం తన కృషితోనే ప్రధాని మోడీ నిధులు కేటాయించారన్నారు. భారత రాష్ట్ర సమితి ప్రచారం కోసం కేసీఆర్ 500 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశాడని విమర్శించారు. హైదరాబాద్ లో కావాలనే కేసీఆర్ ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు కేసీఆర్ ఏర్పాటు చేశారని మండిపడ్డారు. హైదరాబాద్ లో జరగబోయే భారీ బహిరంగ సభ జన సమీకరణ కోసం పెద్దపల్లి జిల్లా రామగుండంలోని తన నివాసంలో నాయకులు, కార్యకర్తలతో వివేక్ సమావేశమయ్యారు. కనివినీ ఎరుగని రీతిలోబీజేపీ సభ జరగబోతుందని ప్రతీ ఒక్కరూ రావాలని కోరారు.

# ప్రసవ సమయంలో వైద్యుల నిర్లక్ష్యం

**ఫెర్నాండెజ్ ఆస్పత్రికి 60లక్షల జరిమానా**




**హైదరాబాద్, జూన్ 29 (అక్షర వెలుగు):** ఫెర్నాండెజ్ హాస్పిటల్‌కు హైదరాబాద్ వినియోగదారుల ఫోరం జరిమానా విధించింది. రోగి కుటుంబానికి రూ.60 లక్షల పరిహారం చెల్లించాలని ఆసుపత్రికి వినియోగదారుల ఫోరం ఆదేశాలు జారీ చేసింది. 2019లో హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఒక గర్భిణీకి డాక్టర్ల నిర్లక్షంతో బిడ్డ అంగవైకల్యంతో పుట్టింది. 2019లో ఫిబ్రవరి 14న శిరీష హాస్పిటల్‌లో చేరింది. వైద్యులు నార్మల్ డెలివరీ చేస్తామని చెప్పారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 15న అత్యవసరంగా వైద్యులు సిజరిన్ చేశారు. నార్మల్ డెలివరీకి ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ప్రసవ సమయంలో డాక్టర్ల తప్పిదం కారణంగా అంగవైకల్యంతో శిశువు జన్మించింది. డాక్టర్లు అందించిన వైద్యం, మెడికల్ రిపోర్ట్‌లతో కోర్టును బాధితురాలు ఆశ్రయించింది. వైద్యుల నిర్లక్ష్యం ఉందని కోర్టు తెలిపింది. ఇదే అంశంపై హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.

# నేడు పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ ఎగ్జామ్

**నిముషం ఆలస్యమైనా అనుమతి లేదు❑గంటముందు నుంచే కేంద్రాలకు అనుమతి**

**హైదరాబాద్, జూన్ 29 (అక్షర వెలుగు):** తెలంగాణ వ్యాప్తంగా ఈ నెల 30వ తేదీన పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ పాలీసెట్-2022 ను నిర్వహించనున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటు వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సులకు ఈ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా ప్రవేశాలు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 365 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి గంట ముందే అభ్యర్థులను అనుమతి స్తామని అధికారులు పేర్కొన్నారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించ బోమని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. పరీక్ష రాసేవారు తప్పకుండా 10 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. హెచ్‌బీ బ్లాక్ పెన్సిల్, ఏరేసర్, బ్లూ లేదా బ్లాక్ పెన్ తప్పకుండా తీసుకు రావాలి. హాల్ టికెట్ మీద ఫోటో ప్రింట్ కాని యెడల.. అలాంటి అభ్యర్థులు తమ వెంట ఒక పాస్‌పోర్టు సైజ్ ఫోటో, ఐడీ ప్రూఫ్(ఆధార్ కార్డ్) తెచ్చుకోవాలి. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవు. పరీక్ష రాసే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మాస్కు ధరించాలి. ఇంజినీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు మ్యాథ్స్ 60 మార్కులు, ఫిజిక్స్, కెమిస్ట్రీ 30 మార్కుల చొప్పున ప్రశ్నలను చేయాల్సి ఉంటుంది. వ్యవసాయం, ఉద్యానవనం, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా బయోలాజికల్ సైన్స్‌లో మరో 30 మార్కుల ప్రశ్నలు చేయాల్సి ఉంటుంది.

# అవిభక్త కవలలు వీణావాణిలకు మంత్రుల ప్రశంసలు

**ఇంటర్‌లో మంచి మార్కులు సాధించడంపై ఆనందం**





**హైదరాబాద్, జూన్ 29 (అక్షర వెలుగు):** అవిభక్త కవలలు వీణా వాణిలను మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ లు కలిశారు. ఇంటర్‌లో మంచి మార్కులు సాధించి పాస్ కావడంతో వారిని అభినందించారు. బాలసదన్‌లో ఉంటున్న వీణా వాణిలను అభినందించిన అనంతరం మంత్రులు సబితా, సత్యవతి రాథోడ్ లు మీడియాతో మాట్లాడారు. ఇంటర్ లో ఫెయిల్ అయిన విద్యార్థులు మనోస్థైర్యాన్ని కోల్పోవద్దని మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఉంటుందని మరోసారి గుర్తు చేశారు. విద్యా సంవత్సరం నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మంచి మార్కులు సాధించిన ఇంటర్ గురుకుల విద్యార్థులను అభినందిస్తున్నట్లు మంత్రి సబితా తెలిపారు. కరోనాతో అనాథలైన పిల్లలను కూడా ప్రభుత్వం చదివిస్తోందన్నారు. వీణా వాణిలను కలిసి తాము అభినందించామని మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. ఆమె తల్లికి ఇక్కడే ఉద్యోగం ఇచ్చామని తెలిపారు. సీఏ చదువుకుంటామని.. బయటకు వెళ్లే పరిస్థితి లేదని వీణా వాణిలుచెప్పారన్నారు. దీంతో వారికి శ్రీ మేధలో అడ్మిషన్ తీసుకోవడం జరిగిందని, వారికి ఉచితంగానే కోచింగ్ ఇస్తామని వాళ్లు చెప్పారన్నారు. ఇక ఆపరేషన్ విషయంలో వైద్యులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉండవని వైద్యులు చెబితే ప్రభుత్వం ఆపరేషన్ కు ఏర్పాట్లు చేస్తుందన్నారు మంత్రి సత్యవతి రాథోడ్. వీణా వాణిలు ఇంటర్ లో అద్భుత ప్రతిభ కనబరిచారు. వెంగళరావునగర్ లోని డివిజన్ స్టేట్ హోం ఆవరణలో ఉన్న బాలసదనంలో ఉంటూ చదువుకుంటున్నారు. ఇంటర్ పరీక్షల్లో 70 శాతానికి పైగా మార్కులతో ఇంటర్ పాస్ అయ్యారు. ఇటీవలే విడుదల చేసిన ఫలితాల్లో సీఈసీలో వీణాకు 712, వాణికి 707 మార్కులు వచ్చాయి. ప్రత్యేక పరిస్థితుల్లో ఇంటర్ బోర్డు వీణావాణిలకు స్టేట్ హోం నుంచే పరీక్ష రాసే అవకాశం కల్పించింది.

# డ్రగ్స్ అమ్మకాలు చేస్తున్న ముఠా అరెస్ట్

**ఇక్కడే తిష్ట వేసిన నైజీరియన్స్‌పై చర్యలు**

**హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడి**

**హైదరాబాద్, జూన్ 29 (అక్షర వెలుగు):** నగరంలో డ్రగ్స్ అమ్మకాలు చేస్తున్న ముఠాను అరెస్ట్ చేయడం జరిగిందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. కొకైన్ ను ఢిల్లీ కేంద్రంగా అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు, ఎయిర్ పోర్ట్‌లో భారీగా డ్రగ్స్ ను పట్టుబడుతోందన్నారు. ఎబుకా సుజీ డ్రగ్స్ దందా చేస్తున్నాడని, ఇతని కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఎయిర్ పోర్ట్ లలో ఆఫీఎకి దొరికిన గ్యాంగ్ కు ఇతనికి సంబంధాలు ఉన్నాయన్నారు. దేశంలో అన్ని నగరాల్లో నెట్ వర్క్ ఏర్పాటు చేసి డ్రగ్స్ దందా చేస్తున్నట్లు తెలిపారు. ఇన్ స్టా గ్రామ్, వాట్సాప్, స్నాప్ చాట్ కొన్ని యాప్స్ ద్వారా డ్రగ్స్ ఆర్డర్ తీసుకొని సప్లై చేస్తున్నట్లు వివరించారు. ఇలా డ్రగ్స్ సరఫరా చేస్తున్న రెండు ముఠాలను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. 'హేన్రి చిగ్బో అనే వ్యక్తి టూరిస్ట్ వీసా మీద వచ్చాడు. వీసా గడువు ముగిసినా ఇండియా లో ఉంటూ డ్రగ్స్ సప్లై చేస్తున్నాడు. గ్రాము రూ. 8 వేలకు కొనుగోలు చేసి రూ. 10 వేలకు అమ్ముతు న్నాడు. ఇమాన్యుల్ అనే మరో కీలక నిందితుడు ఢిల్లీ కేంద్రంగా డ్రగ్స్ చేస్తున్నాడు. ఇమాన్యుల్, ఎబుకా సుజీ ఇద్దరూ ఒకే గ్యాంగ్ కి చెందిన వారుగా అనుమానిస్తున్నాం. త్వరలో వీరిని పట్టుకుంటాం' అని తెలిపారు. ఇక వీసాలు ముగిసినా ఇండియాలో ఉంటున్న నైజీరియా వాసులను వారి దేశాలకు పంపుతామని ఐదుగురిని వారి దేశానికి పంపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు, భారతదేశానికి వచ్చి అక్రమంగా ఉంటున్నారన్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి బ్యాంక్ అకౌంట్ లు ఓపెన్ చేసి వ్యాపారాలు చేస్తున్నార న్నారు. ఎయిర్ టికెట్ల కొనుగోలు చేసి స్వయంగా వారిని వారి దేశానికి అప్పగిస్తున్నట్లు తెలిపారు. 2500 మంది ఆఫ్రికన్స్ ఉంటే అందులో 750 మందికి పైగానే వీసాలు గడువు ముగిసిన వారు ఉన్నారని వివరించారు. కా÷-డఁ్గ÷న్స్ సెర్చ్ చేసి మిగిలిన వారిని కూడా త్వరలో పట్టుకుంటామని స్పష్టం చేశారు. వీరిపై కేసులు లేకుండా వారి దేశాలకు పంపాలని నిర్ణయించామన్నారు. వీరిపై కేసులు పెడితే వారి దేశానికి పంపడానికి ఇబ్బందిగా ఉంటుందని సీపీ ఆనంద్ తెలిపారు.

# పాఠశాల విద్యా క్యాలెండర్ విడుదల

**మొత్తం 230 పనిదినాలు ఉండేలా షెడ్యూల్**

**వచ్చే ఏడాది ఏప్రిల్ 24 వరకు పాఠశాలలు**



**హైదరాబాద్, జూన్ 29 (అక్షర వెలుగు):** 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను తెలంగాణ పాఠశాల విద్యాశాఖ బుధవారం విడుదల చేసింది. ఈ విద్యా సంవత్సరంలో ఒకటి నుంచి పదో తరగతి వరకు మొత్తం 230 పని దినాలు ఉంటాయని ప్రకటించింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 24వ తేదీ వరకు పాఠశాలలు కొనసాగనున్నాయి. ఏప్రిల్ 25 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉంటాయి. మొదటి ఎఫ్ఏజులై 21 లోపు, ఎఫ్ఏ-2 పరీక్షలు సెప్టెంబర్ 5 లోపు నిర్వహించాలని స్కూల్ ఎడ్యుకేషన్ సూచించింది. ఇక ఎస్ఏ-1 పరీక్షలు నవంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఎఫ్ఏ-3 ఎగ్జామ్స్ డిసెంబర్ 21 లోపు, ఎఫ్ఏ -4 పరీక్షలను పదో తరగతి విద్యార్థులకు జనవరి 31 లోపు, 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 28 లోపు నిర్వహించనున్నారు. 1 నుంచి 9 తరగతులకు ఎస్ఏ-2 పరీక్షలను ఏప్రిల్ 10 నుంచి 17 వరకు నిర్వహించాలని స్కూల్ ఎడ్యుకేషన్ ప్రకటించింది. ఫిబ్రవరి 28 లోపు టెన్త్ స్టూడెంట్స్‌కు ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. ఎస్సెస్సీ బోర్డు ఎగ్జామ్స్ మార్చి నెలలో నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇక సెలవుల విషయానికి వస్తే దసరా సెలవులు అక్టోబర్ 26 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు 14 రోజులు ఉంటాయి. క్రిస్మస్ సెలవులు డిసెంబర్ 22 నుంచి 28 వరకు 7 రోజులు ఉంటాయి. సంక్రాంతి సెలవులు జనవరి 13 నుంచి 17 వరకు 5 రోజులు ఇస్తారు.

# దోస్త్ షెడ్యూల్ విడుదల చేసిన ఉన్నత విద్యామండలి




**హైదరాబాద్, జూన్ 29 (అక్షర వెలుగు):** డిగ్రీ దోస్త్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి మాసబ్ ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలిలో ప్రకటించారు. ఈ సందర్భంగా గత 5సంవత్సరాలుగా దోస్త్ నిర్వహణలో విద్యార్థులకు విషయాలు తెలియజేయడంలో మీడియా కీలక పాత్ర పోషించారని చెప్పారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి ఇంటర్ ఫలితాలు విడుదలైన వెంటనే దోస్త్ నోటిపికేషన్ విడుదల చేశామని పేర్కొన్నారు. దోస్త్ షెడ్యూల్ వివరాల్లోకి వెళితే... దోస్త్ ఫస్ట్ ఫేజ్ జూలై 1 నుంచి 30వరకు... వెబ్ ఆప్షన్ జూలై 6 నుంచి 30వ తేదీ వరకు, ఫేజ్ 1 సీట్స్ కేటాయింపు ఆగస్టు 6, పేజ్ 2 రిజిస్ట్రేషన్ ఆగస్టు 7 నుంచి ఆగస్టు 21 వరకు, వెబ్ ఆప్షన్ ఆగస్టు 7 నుంచి ఆగస్టు 22 వరకు, పేజ్ 2 సీట్స్ అలాట్ మెంట్ ఆగస్టు 27, ఫేజ్ 3 రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 12 వరకు, ఫేజ్ 3 సీట్స్ అలాట్ మెంట్ సెప్టెంబర్ 16, అక్టోబర్ 1 నుంచి డిగ్రీ రెగ్యులర్ తరగతులు ప్రారంభంకానున్నట్లు వెల్లడించారు.




# చలన చిత్రం

## సినీనటి మీనా ఇంట్లో తీవ్ర విషాదం

**భర్త విద్యాసాగర్ హఠాత్మరణంతో దిగ్భ్రాంతి**

**తీవ్ర విచారం వ్యక్తంచేసిన బాలీవుడ్ నటులు**



సినీనటి మీనా భర్త హఠాత్మరణంతో ఆమె ఇంట విషాదం నెలకొంది. సీనియర్ నటి మీనా భర్త విద్యాసాగర్(48) హఠాన్మరణం చెందిన విషయం తెలిసిందే. శ్వాసకోశ సమస్యతో బాధ పడుతున్న ఆయన చెన్నై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. కాగా, ఆయన మృతిపై ఇప్పుడు పలు అనుమానాలు మొదలయ్యాయి. పావురాల వ్యర్థాల నుంచి వచ్చిన గాలిని పీల్చడం వల్లే విద్యాసాగర్ మృతి చెందాడని స్థానిక మీడియాలో వార్తలు వెలుబడుతున్నాయి. మీనా ఫ్యామిలీ మొత్తానికి గతంలో కరోనా సోకింది. కోవిడ్ నుంచి కోలుకున్నప్పటికీ... విద్యాసాగర్ కొన్ని నెలలుగా పోస్ట్ కోవిడ్ సమస్యలతో బాధపడుతున్నాడు. వీరిది పెద్దలు కుదిర్చిన వివాహం. 2009 జులై 12న వీరు మూడుముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. 2011లో వీరికి నైనిక జన్మించింది. ఆమె కూడా తమిళ్‌లో 'తెరీ' అనే చిత్రంతో అరంగేట్రం చేసింది. భర్తే తన ప్రపంచం అని.. కుమార్తె నా హృదయం అంటూ కొన్నాళ్ల క్రితం అలీతో సరదాగా కార్యక్రమంలో తన కుటుంబం గురించి చెప్పుకుని సంతోషపడ్డారు మీనా. ఇలా అంతా బాగుందన్న టైంలో పావురాల వ్యర్థాల నుంచి వచ్చే గాలిని పీల్చడం వల్ల మీనా భర్తకు ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్? అయింది. అది కాస్తా కరోనాతో తీవ్రమవడం వల్ల ప్రాణాలు కోల్పోయారు. 13 ఏళ్ల వివాహ బంధం.. ఓ పాప.. ఇలా అంతా బాగుందన్న సమయంలో మీనా ఇంట విషాదం నెలకొనడం దురదృష్ట కరమని సినీప్రముఖులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. పోస్ట్ కోవిడ్ సమస్యలు మాత్రమే ఆయన మృతికి కారణం కాకపోవచ్చని, పావురాల వ్యర్థాల నుంచి వచ్చిన గాలిని పీల్చడం వల్లే శ్వాసకోశ సమస్య రెట్టింపై ప్రాణాంతకంగా మారిందని స్థానిక మీడియాలో పలు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మీనా ఫ్యామిలీ నివాసం ఉండే ఇంటికి సమీపంలో పావురాలు ఎక్కువగా ఉంటాయి. వాటికి విద్యాసాగర్ తరచూ దానా వేస్తూ అక్కడే గడిపేవాడట. కోవిడ్ సోకిన సమయంలో విద్యాసాగర్ ఊపిరితిత్తులు పాడైపోయినట్లు వైద్యులు గుర్తించారు. ఊపిరితిత్తుల మార్పిడి చేయించాలని వైద్యులు సూచించినప్పటికీ.. దాతలు దొరక్కపోవడంతో విద్యాసాగర్ మృతి చెందినట్లు తెలుస్తోంది. మీనా, విద్యాసాగర్‌ల వివాహం 2009లో జరిగింది. వీరికి ఒక పాప. పేరు నైనిక. తలపతి విజయ్ హీరోగా వచ్చిన తేరీ సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించింది. పోస్ట్ కోవిడ్ సమస్యలతో బాధపడుతున్న విద్యాసాగర్ చెన్నైలోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి హఠాత్తుగా కన్నుమూశారు. దీంతో సినీ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. విక్టరీ వెంకటేశ్, మంచు లక్ష్మి, ఖుష్బూతోపాటు పలువురు సినీ తారలు విద్యాసాగర్ మృతిపట్ల సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు. 'విద్యాసాగర్ మరణం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇది చాలా బాధకరం. మీనా, ఆమె కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి.' అని వెకంటేశ్ ట్విటర్‌లో పేర్కొన్నారు. మీనా భర్త మరణించారన్న విషాదకరమైన వార్తతో మేల్కొన్నాను. విద్యాసాగర్ కోవిడ్ సమస్యల కారణంగా కన్నుమూశారు. ఆమె కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి' అని లక్ష్మి మంచు ట్వీట్ చేశారు. చాలా బాధకరమైన వార్తతో మేల్కొన్నాను. మీనా భర్త సాగర్ ఇక మాతో లేదని తెలిసి గుండె ముక్కలైంది. అతను చాలా కాలంగా ఊపిరితిత్తుల సమస్యతో పోరాడుతున్నాడు. విధి చాలా క్రూరమైంది. బాధను వ్యక్తపరిచేందుకు మాటలు సరిపోవు. మీనా కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి.' అని ఖుష్బూ తెలిపారు. మీనా భర్త విద్యాసాగర్ అకాల మరణ వార్త దిగ్భ్రాంతికి గురిచేసింది. మీనా, ఆమె కుటుంబ సభ్యులకు నా కుటుంబం తరఫున ప్రగాఢ సానుభూతి. విద్యాసాగర్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను' అని నటుడు, రాజకీయవేత్త శరత్ కుమార్ తెలిపారు.

## సౌత్ స్టార్ సూర్యకు ఆస్కార్ ఆహ్వానం

**ఆర్గనైజింగ్ కమిటీలో పేరు నమోదు**



సౌత్ ఇండస్ట్రీ గర్వించదగ్గ నటుల్లో సూర్య ఒకరు. విభిన్నతరహా కథాంశాలు, విలక్షణమైన పాత్రలతో ప్రత్యేక అభిమాన గణాన్ని సంపాదించుకున్నారు. యాక్షన్, థ్రిల్లర్, ఫ్యామిలీ డ్రామాస్, హారర్ ..ఇలా ఒకటేమిటి దాదాపు అన్ని జోనర్స్ లోనూ సూర్య నటించి మెప్పించారు. ప్రయోగాలకు ఏమాత్రం వెనుకాడని సూర్య నుంచి రీసెంట్ గా 'ఆకాశం నీహద్దురా, జైభీమ్' అనే ఆణిముత్యాల్లాంటి సినిమాలు వచ్చాయి. ఓటీటీలో డైరెక్ట్ గా విడుదలైన ఈ రెండు సినిమాలూ ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ రెండూ సామాజిక కథాంశాలతో తెరకెక్కాయి. వీటిలో జైభీమ్ చిత్రం ఆస్కార్ నామినేషన్స్‌కు కూడా వెళ్ళింది. కానీ దురదృష్టవశాత్తు రేసులో నిలబడలేకపోయింది. దాంతో సూర్య అభిమానులు తీవ్రంగా నిరాశ చెందారు. అయితే ఇప్పుడు మరోరకంగా అభిమానులు గర్వపడే వార్తొకటి వచ్చింది. సూర్యకు ఆస్కార్ అకాడమీ నుంచి ఆహ్వానం అందింది. దాంతో సౌత్ ఇండియా హీరోల్లో సూర్యకి దక్కిన గౌరవం ఇంతకు ముందు మరెవరికీ దక్కలేదని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అయితే ఇంతకు ముందు మెగాస్టార్ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది. 1988 లో చిరుకి ఆస్కార్ అవార్డుల ఫంక్షన్ కు ఆహ్వానం అందింది. అప్పట్లో ఈ వార్త సంచలనమైంది. ఆ తర్వాత మళ్లీ అలాంటి ఆహ్వానం అందుకున్న మరో హీరోగా సూర్య ప్రత్యేకంగా నిలుస్తున్నాడు. 2022 ఆస్కార్ అవార్డు కార్యక్రమం ఆర్గనైజర్స్ కమిటీలో 397మందికి సభ్యత్వం ఇచ్చారు. ఆ జాబితాలో సూర్యకు కూడా చోటు దక్కింది. ఇలా ఆస్కార్ అవార్డ్ ఆర్గనైజర్స్ కమిటీలో మెంబర్ షిప్ దక్కించుకొన్న సౌత్ స్టార్ సూర్యమాత్రమే. 2021 ఆస్కార్ అవార్డులకు నామినేట్ అయిన సినిమాల్లోని నటీనటులకు ఈ మెంబర్ షిప్ దక్కుతుంది.

## బిల్‌గేట్స్‌ను కలుసుకున్న మహేశ్‌బాబు దంపతులు



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు, ఆయన సతీమణి నమ్రత ప్రపంచంలోనే గొప్పవ్యక్తులలో ఒకరైన బిల్ గేట్స్ ను కలిశారు. సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రతలు ఆయనను కలిసి కాసేపు ముచ్చటించారు.మహేశ్ ఫ్యామిలీ ప్రస్తుతం హాలీడే ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తుంది. ఈ క్రమంలోనే అమెరికాలోని న్యూజెర్సీలో బిల్ గేట్స్‌ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనతో పలు విషయాలను మాట్లాడినట్లుగా సమాచారం. ఈ నేపథ్యంలో తాజా ఫోటోను మహేష్ బాబు సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'బిల్ గేట్స్ వంటి గొప్ప వ్యక్తిని కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది'.. అంటూ పోస్ట్‌లో కామెంట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట చక్కర్లు కొడుతూ వైరల్ అవుతోంది. ఇక మహేష్ బాబు హీరోగా పరశురామ్ దర్శకత్వంలో రూపొందిన 'సర్కారు వారి పాట' ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్ సాధించింది. త్వరలోనే త్రివిక్రమ్ దర్శకత్వంలో నెక్స్ట్ సినిమాను చేయబోతున్నారు. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించబోతుండగా, సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఎస్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. దీని తర్వాత రాజమౌళి దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చిత్రాన్ని చేయనున్న సంగతి తెలిసిందే. వచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## వెంకీతో జాతిరత్నాలు డైరెక్టర్ సినిమా



గతేడాది 'నారప్ప, దృశ్యం 2 చిత్రాలతో వరుసగా ఓటీటీలో ప్రేక్షకుల్ని థ్రిల్ చేశారు విక్టరీ వెంకటేశ్. ఈ ఏడాది 'ఎఫ్ 3' చిత్రంతో అభిమానులకు వేసవి వినోదాన్ని అందించారు. తదుపరిగా వెంకీ ఏ సినిమా చేయబోతున్నారు అనే విషయంలో ఇప్పుడు ఆసక్తి నెలకొంది. రానాతో కలిసి 'రానా నాయుడు' అనే వెబ్ సిరీస్ లో నటిస్తున్నారు. ఈ ఇద్దరికీ ఇదే మొదటి డిజిటల్ ఎంట్రీ. ఇప్పటికే టాకీ పార్ట్ కంప్లీట్ చేసుకొన్న ఈ సిరీస్ అతి త్వరలో నెట్‌ప్లిక్స్ లో స్ట్రీమింగ్ కాబోతోంది. మరో పక్క వెంకటేశ్ .. బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ చిత్రం 'కభీ ఈద్ కభీ దీవాలి'లో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారు. 'అనారి తక్‌ధీర్ వాలా సినిమాల తర్వాత చాలా కాలానికి వెంకటేశ్ బాలీవుడ్ తెరపై కనిపించబోతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతోంది.ఇక వెంకీ టాలీవుడ్ చిత్రాల విషయానికొస్తే.. ఆయన తదుపరి సినిమా కోసం ఎందరో దర్శకుల పేర్లు వినిపించాయి. వాటిలో ఏ ఒక్కటీ కన్ఫర్మ్ కాలేదు. తాజాగా 'జాతిరత్నాలు'దర్శకుడు అనుదీప్ కెవీ పేరు వార్తల్లో నిలుస్తోంది. 'పిట్టగోడ' చిత్రంతో దర్శకుడిగా టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన అనుదీప్.. 'జాతిరత్నాలు' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం తమిళ హీరో శివ కార్తికేయన్ తో 'ప్రిన్స్' అనే మూవీని తెరకెక్కిస్తున్నాడు. తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. దీని తర్వాత అనుదీప్ వెంకటేశ్ తో జతకట్టే అవకాశాలున్నాయని సమాచారం. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో ఓ కామెడీ ఎంటర్ టైనర్ రాబోతోందట. కామెడీ చిత్రాలకు చిరునామాగా నిలుస్తోన్న అనుదీప్, కామెడీ టైమింగ్ లో తిరుగులేని వెంకీ.. ఇద్దరూ కలిస్తే ఆ సినిమా ఎలా ఉండబోతుందో ఊహించొచ్చు. అనుదీప్ చెప్పిన లైన్ వెంకీకి బాగా నచ్చి దాన్ని పూర్తి స్థాయిలో దవలప్ చేయమని వెంకీ చెప్పాడట. ప్రస్తుతం అనుదీప్ అండ్ టీమ్ స్క్రిప్ట్ వర్క్ లో బిజీగా ఉన్నట్టు టాక్. 'ప్రిన్స్' చిత్రాన్ని విడుదల చేసిన తర్వాత వెంకటేశ్ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్ళబోతున్నారట.

## మెగాస్టార్ బర్త్‌డే నాటికి భోళాశంకర్ టీజర్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్నభోళా శంకర్' మెహర్ రమేష్ దర్శకత్వంలో సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇందులో చిరంజీవికి చెల్లెలిగా స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్, తమన్నా భాటియా హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. మణిశర్మ తనయుడు మహతి స్వరసాగర్ ఈ మూవీకి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే, 'భోళా శంకర్' నుంచి రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. తమిళంలో అజిత్ హీరోగా తెరకెక్కిన సూపర్ హిట్ మూవీ 'వేదాళం'కి అఫీషియల్ రీమేక్‌గా తెరకెక్కుతున్న 'భోళా శంకర్', సోదరి సెంటిమెంట్ - యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతుంది. అయితే, ఈ మూవీ నుండి ఫస్ట్ లుక్ టీజర్ ఎప్పుడు వస్తుందో అని మెగా అభిమానులే కాకుండా ప్రేక్షకులందరూ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో నెట్టింట ఓ హాట్ న్యూస్ వచ్చి చక్కర్లు కొడుతోంది. చిరంజీవి బర్త్ డే సందర్భంగా ఆగష్టు 22న చిత్ర ఫస్ట్ టీజర్‌ను విడుదల చేసేందుకు యూనిట్ సన్నాహాలు చేస్తోందట.మెగాస్టార్ పుట్టినరోజు సందర్భంగా మెగా ట్రీట్ ఇవ్వాలని పక్కాగా మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారట. చిరు నటిస్తున్న మెగా '154'.. 2023, సంక్రాంతికి రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. ఇటీవలే అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడిస్తూ పోస్టర్‌ను వదిలారు. ఇక ఇదే ఏడాది చిరంజీవి నటిస్తున్న 'గాడ్ ఫాదర్' సినిమాను రిలీజ్ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. మోహన్ రాజా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్, నయనతార, సత్యదేవ్, పూరి జగన్నాథ్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.




## ప్రభాస్ సలార్‌లో యశ్ కీలక రోల్

**నెట్టింట వైరల్‌గా వార్త ప్రచారం**



పాన్ ఇండియాస్టార్ ప్రభాస్ ప్రస్తుతం నాలుగు పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఓంరౌత్ 'ఆదిపురుష్' టాకీ పార్ట్ పూర్తి చేసుకోగా, ప్రస్తుతం సీజీ వర్క్ జరుగుతోంది. నాగ్ అశ్విన్ 'ప్రాజెక్ట్ కె' చిత్రం షూటింగ్ దశలో ఉంది. ప్రశాంత్ నీల్ 'సలార్' మూవీ .. షూటింగ్ చివరిదశలో ఉంది. సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' (÷ఔతిసతిబి) చిత్రం త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టనుంది. ప్రశాంత్ నీల్ రీసెంట్ మూవీ 'కేజీఎఫ్ 2' అఖండ విజయంతో 'సలార్' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దానికి తగ్గట్టుగానే ఈ సినిమాను ఆసక్తికరమైన కథాకథనాలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకునేందుకు అన్నిరకాలుగానూ శ్రమిస్తున్నాడు దర్శకుడు. భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ సినిమాలో అభిమానుల కోసం బోలెడన్ని సర్ ప్రైజుల్ని రెడీ చేస్తున్నారు. అందులో భాగంగా 'సలార్' చిత్రంలో రాకీ భాయ్ క్యామియో రోల్ చేయబోతున్నట్టు సమాచారం.'కేజీఎఫ్ 2' సూపర్ సక్సెస్ తో కన్నడ రాక్ స్టార్ యశ్. ప్రభాస్ లాగానే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నాడు. అన్ని భాషల్లోనూ అతడికి భారీ క్రేజ్ ఏర్పడింది. దాన్ని క్యాష్ చేసుకోవాలనే ఆలోచనతోనే యశ్ స్క్రీన్ ప్రెజెన్స్‌ను.. 'సలార్' చిత్రానికి హైలైట్‌గా మార్చనున్నాడని తెలుస్తోంది. 'కేజీఎఫ్' తరహాలోనే 'సలార్' చిత్రం ప్రేక్షకుల్ని ఓ రేంజ్ లో థ్రిల్ చేస్తుందని చెబుతున్నారు. బొగ్గుగనుల మాఫియా నేపథ్యంలో 'సలార్' చిత్రం తెరకెక్కనుందని సమాచారం. శ్రుతి హాసన్ కథానాయికగా నటిస్తుండగా.. జగపతి బాబు విలన్ గా ఆకట్టుకోబోతున్నారు. వచ్చే ఏడాది విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాలో యశ్ నటిస్తున్నాడో లేదో తెలియాలంటే.. కొద్దిరోజులు ఆగాల్సిందే.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,